విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

దేశ సంపదను దొంగల చేతిలో పెట్టిన మోదీ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య

కనిగిరి సీపీఐ-సీపీఎం ఆధ్వర్యంలో బహిరంగ సభ

విశాలాంధ్ర-కనిగిరి: మోదీ తొమ్మిదేళ్ల పాలనలో కోట్లకు పడగలెత్తిన కుబేరులకు తప్ప సామాన్య ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని రైతులు, కార్మికులు, యువకులతో పాటు అన్ని వర్గాల ప్రజలు మోదీ పాలనపై విసుగెత్తిపోయారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు బీ వెంకట్ అన్నారు. సోమవారం కనిగిరి క్లబ్ రోడ్‌లో సీపీఐ, సీపీఎం ప్రచార భేరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రసంగించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి బీజేపీ ప్రభుత్వానికి మద్దతు పలికి ప్రజలపై పన్ను భారాలు వేయటమే పనిగా పెట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో విభజన చట్టాలు, ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి వంటి సమస్యలపై బీజేపీని నిలదీసే సత్తా లేదన్నారు. రాష్ట్రంలో ప్రజలకు విద్యుత్ చార్జీలు, చెత్త చార్జీలు, ఆస్తి పన్ను, బస్సు చార్జీలు ఏడుసార్లు పెంచిన జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఎందుకు నమ్మాలని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పులమయం చేసి సంక్షేమం లేకుండా 40 ఏళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పలికే పార్టీలన్నీ కమ్యూనిస్టులకు శత్రువులే అని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను కమ్యూనిస్టులు నిరంతరం వ్యతిరేకిస్తారన్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకుడైన రాష్ట్రంలో పర్యటనకు రావచ్చునని అది రాజ్యాంగం కల్పించిన హక్కని గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో దళితులపై హత్యలు దారుణాలు మారణ హోమాలు జరిగితే మాట్లాడని మంత్రి ఆదిమూలపు సురేష్ చంద్రబాబు పర్యటనలో చొక్కా విప్పి రోడ్డుపై బైఠాయించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో దళితులైన అచ్చన్న, సుధాకర్, జడ్జి రామకృష్ణలను దారుణంగా హింసించి హత్య చేస్తే మాట్లాడని ఆదిమూలపు సురేష్ ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సురేష్ మంత్రి పదవిని కాపాడుకునేందుకే ఇలాంటి డ్రామాలకు తెరలేపారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో పూర్తిగా వైఫల్యం చెందాయని ప్రజలు వచ్చే ఎన్నికల్లో మోదీ జగన్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. జిల్లాలో పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతి అయిన సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వాలు అవినీతిమయం చేశాయని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి పేదలకు స్థానికంగా జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై రవీంద్రబాబు, సయ్యద్ మౌలాలి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి, పూస వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కే మాల్యాద్రి, కనిగిరి నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ యాసీన్, సీపీఎం కనిగిరి పట్టణ కమిటీ కార్యదర్శి పీసీ కేశవరావు, కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, గులాం హుస్సేన్, మండల కార్యదర్శి జీపీ రామారావు, బ్యంగి సుబ్రహ్మణ్యం, బడుగు వెంకటేశ్వర్లు, ఊస వెంకటేశ్వర్లు, పిల్లి తిప్పారెడ్డి, ఏఐటీయూసీ కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, పోతుల ప్రభాకర్, ఎస్ కే వై పెద్ద మస్తాన్, ఇత్రి వెంకట్‌రెడ్డి, పాలపర్తి మస్తాన్రావు, నరసింహారావు, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, పుట్టా సుబ్బారావు, గాయత్రి పాల్గొన్నారు.

దొనకొండ: కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని కాపాడుకుందామంటూ సీపీఐ, సీపీఎం నాయకులు చెన్నుబోయిన గురుమూర్తి, చిరుపల్లి అంజయ్య పిలుపునిచ్చారు. స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్‌లో మోదీని ఓడించి దేశాన్ని కాపాడండి ప్రచార భేరి కార్యక్రమాన్ని రెండు పార్టీల నాయకులు నిర్వహించారు. సీపీఐ నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, సీపీయం నాయకులు అంజయ్య ఏఐవైఎఫ్ ఆర్.కరుణానిధి, బచ్చలకూరి మరియదాసు, ఏసు, భూషణం, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలసిన కోటపాటి, కూడలి

విశాలాంధ్ర-హనుమంతుని పాడు: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మార్కాపురం పట్టణంలోని జరిగిన అన్నదాతల ఆత్మీయ సమావేశానికి, విజయభేరి కార్యక్రమాలకు టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబును హనుమంతుని పాడు టీడీపీ మండల సీనియర్ నాయకులు, రిటైర్డ్ హెచ్.యం కోటపాటి శేషయ్య, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి దాశరథ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సెల్ఫీ ఛాలెంజ్

విశాలాంధ్ర-పామూరు: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.90 లక్షలతో నూతన పోలీస్‌స్టేషన్‌ను మండల కేంద్రమైన పామూరులో నిర్మించామని, పట్టణ అభివృద్ధిలో టీడీపీ భాగస్వామ్యం ఉందని టీడీపీ నాయకులు చెప్పారు. సోమవారం సెల్ఫీ ఛాలెంజ్ ద్వారా పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్.ఖాజా రహంతుల్లా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి, మత్స్యకార సంఘ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రంతుల్లా, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శేషం మోషే చూపించారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర-కంభం: కంభం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో మండల వ్యాప్తంగా ఉద్యానవన పంటలు అరటి, బొప్పాయి పంటలు భారీగా దెబ్బ తిన్నాయి. కంభం మండలం పోరుమామిళ్లపల్లి, చిన్న కంభం, గ్రామాల్లో ఈదురు గాలులకు 150 ఎకరాల్లో అరటి, బొప్పాయి నష్టపోయినట్లుగా ఉద్యానవన శాఖ అధికారి దుత్తా శ్వేత తెలిపారు. నష్టపోయిన పంటలను పరిశీలించి నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపామని తెలిపారు.

నీటికోసం నిరసన

విశాలాంధ్ర-యర్రగొండ పాలెం: యర్రగొండపాలెం పంచాయతీలోని తిరుమలగిరి కాలనీకి చెందిన గిరిజన మహిళలు తాగునీటి కోసం రోడ్డు ఎక్కారు. ఖాళీ బిందెలతో సోమవారం నిరసన తెలిపారు. వేసవి ప్రారంభమైనప్పటి నుండి కాలనీకి మూడు రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నారని వారు తెలిపారు. రెండు పర్యాయాలుగా సరఫరా నిలిచిపోయిందన్నారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు నీటి సమస్య గురించి పట్టించుకోవడం లేదన్నారు. ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనెల 21న గాలివానకు విద్యుత్తు లైన్లు పడిపోయి పంపు హౌస్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం మరమ్మతులు చేయించామని, కాలనీకి నీటి సరఫరా చేస్తామని తెలిపారు.

సచివాలయాలతో పంచాయతీ అభివృద్ధి

విశాలాంధ్ర-వెలిగండ్ల: సచివాలయాలతో ఆంధ్ర రాష్ట్ర పంచాయతీలలో అభివృద్ధి శరవేగంగా సాగుతుందని జిల్లా జడ్పీటీసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పీటీసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం గుడిపాటి పల్లి పంచాయతీలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సర్పంచ్ కటికల రిబ్కా అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని తిరుపతిరెడ్డి అన్నారు. వైసీపీ నేత కటికల వెంకటరత్నం మాట్లాడుతూ సీఎం జగన్ సారధ్యంలో పల్లెలు ప్రగతి సాధిస్తున్నాయని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. వెలిగండ్ల ఎంపీడీవో కార్యాలయంలో గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల రిబ్కాకు ఉత్తమ సర్పంచ్ అవార్డు అందజేశారు. సర్పంచ్ దంపతుల ఆధ్వర్యంలో గ్రామంలోని గ్రీన్ అంబాసిడర్లను సన్మానించారు. పంచాయతీ సెక్రెటరీ పద్మ, వార్డు సభ్యులు కటికల అశోక్, గృహ సారథి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

భూములు రీ సర్వే చేయించుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు: భూములు గల యజమానులు ప్రభుత్వం చేస్తున్న భూముల రీ సర్వేకు దగ్గరుండి రీ సర్వే చేయించుకోవాలని తహసిల్దార్ ఎండి నయీమ్ అహ్మద్ తెలిపారు. మండలంలోని ముండ్లమూరు, ఉమామహేశ్వరపురం, చింతలపూడి, వేముల, వేముల బండ, అవిసెనవారిపాలెం, గ్రామాలలో సోమవారం భూముల రీ సర్వేకు గ్రామసభ ఏర్పాటు చేశారు. రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ టి రవి కాంత్. సర్వేయర్ శివప్రసాద్, వీఆర్వోలు దయానందం, సుశీల, రవి. కోటయ్య, మురళి, జాన్ లిపి పాల్గొన్నారు.

ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం

విశాలాంధ్ర-దొనకొండ: వేసవిలో ప్రయాణికుల దాహార్తీ తీర్చేందుకై చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ పేర్కొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ అవరణలో ప్రభు చారిటబుల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావు, రైల్వే వైద్యులు ప్రకాష్, ఎంపీటీసీ గుంటు అజయ్, మల్లెల ఆనంద్‌కుమార్, ఐజక్ దయన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపాదిత ట్రిపుల్ ఐటీ ప్రదేశంలో సెల్ఫీ

విశాలాంధ్ర-పామూరు: మండలంలోని దూబగుంట వద్ద ట్రిపుల్ ఐటీకి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన ప్రదేశంలో టీడీపీ మండల తెలుగు రైతు అధ్యక్షుడు మన్నం రమణయ్య, డైండే శివ శంకర్ సోమవారం సెల్ఫీ దిగారు. ఆనాడు టీడీపీ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకాలను పగలగొట్టి ట్రిపుల్ ఐటీని ఇక్కడ నుంచి ఎక్కడకో తరలించిన వైసీపీ పాలకులు నికృష్ట చేష్టాలకు నిదర్శనమని విమర్శించారు.

వైసీపీకి 79 లక్షల కుటుంబాల మద్దతు: కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం: ఈనెల 7 నుంచి జరుగుతున్న జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు వలంటీర్లు గృహ సారథులు కౌన్సిలర్లు సర్పంచులు ముఖ్య ప్రజా ప్రతినిధులు 79 లక్షల కుటుంబాలను కలవగా వారు మద్దతు తెలిపారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం కోటి 65 లక్షల కుటుంబాలు ఉండగా, అందులో 79 లక్షల కుటుంబాలను కలిసి జగనన్న సంక్షేమ పథకాలను వివరించగా, వారు మద్దతు పలకటం చాలా సంతోషంగా ఉందన్నారు. నాలుగేళ్ల జగనన్న పాలనలో నూతనంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి అభివృద్ధి, సంక్షేమానికి సమానంగా ప్రాధాన్యతను ఇస్తూ పాలనలో దేశానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదర్శంగా నిలిచారన్నారు. పార్టీలకు,వర్గాలకు రహితంగా ప్రతి ఒక్కరు జగనన్నకు మద్దతు పలకాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, వైసీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె. ఇస్మాయిల్, రాష్ట్ర బిసి సెల్ సెక్రటరీ పిఎల్పీ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు పత్తి రవిచంద్ర, బొగ్గరపు శేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్ కె.నగేష్, వైసీపీ నాయకులు గుంటక చెన్నారెడ్డి, యమ్ ఉత్తమ్ కుమార్, డి.బాబి, ఎస్ కె.ఉస్మాన్, పిన్నిక చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పమిడి రమేష్ గుడ్‌బై

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు: దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి పమిడి రమేష్ టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కొంతకాలంగా టీడీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న పమిడి రమేష్ సోమవారం ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. దర్శి నియోజకవర్గంలో పమిడి రమేష్ 2019 ఎన్నికల తరువాత దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నారు. గత ఏడాది జరిగిన దర్శి మునిసిపాలిటీ ఎన్నికల్లో కూడా టీడీపీ విజయకేతనం ఎగురవేయడంలో కీలకపాత్ర పోషించారు. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీ ఎన్నికల్లో వైసీపీ హవా కనిపించినప్పటికీ దర్శిలో మాత్రం మునిసిపాలిటీని కైవసం చేసుకోవడం పమిడి రమేష్ కీలకంగా వ్యవహరించి పార్టీలోనే గుర్తింపు పొందారు. అయితే కొంతకాలంగా ఆ నియోజకవర్గంలో స్థానిక నాయకత్వంలో ఉన్న లోపాలు, అధిష్టానం తనను గుర్తించలేదని మనస్తాపానికి గురయ్యారు. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు కూడా మూడు రోజులు ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి స్థానిక సమస్యలను ప్రస్తావించేందుకు ప్రయత్నం కూడా చేసినప్పటికీ చంద్రబాబు అపాయింట్‌మెంట్ దొరకలేదని తెలుస్తోంది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన రమేష్ టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2014 ఎన్నికల్లో దర్శి నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఆ నియోజకవర్గం నుంచి కదిరి బాబురావు పోటీ చేశారు. శిద్దా రాఘవరావు ఎంపీగా బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసిన కదిరి బాబురావు ఓటమి చెందారు. అక్కడి నుంచి ఆ నియోజకవర్గం నుండి కదిరి బాబురావు దూరమై వైసీపీలో చేరారు. దీంతో పమిడి రమేష్ దర్శి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బాధ్యతలను స్వీకరించారు. కొంతకాలం దర్శి నియోజకవర్గంలో బాగా యాక్టివ్‌గా పనిచేసి కేడర్‌లో ఉత్తేజాన్ని నింపారు. మునిసిపల్ ఎన్నికల వరకు కూడా రమేష్ ఆ నియోజకవర్గంలో టీడీపీ బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకొని అంతా తానై విజయం సాధించారు. తదనంతరం పార్టీలో ఉన్న చిన్న చిన్న విభేదాల కారణాల నేపథ్యంలో పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో ఏ పార్టీలో చేరబోతారనేది ఇంకా స్పష్టత రాలేదు. అయితే వైసీపీలో చేరే అవకాశం ఉన్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

ఘనంగా ముత్తిరెడ్డి జన్మదినం

విశాలాంధ్ర-వెలిగండ్ల: టీడీపీ మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినాన్ని మండలంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కేకు కోసి ఆయనకు తినిపించారు. మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, సాల్మన్‌రాజ్, సుబ్బారెడ్డి, చందా బాలకాశిరెడ్డి, మధు, నాగరాజు, వెంకటయ్య, అంకయ్య పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-గిద్దలూరు: కొంగలవీడు గ్రామంలో సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచి లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ గ్రామ ప్రజల యొక్క అవసరాలను తెలుసుకొని పరిష్కారం చేస్తామని కొంగలవీడు గ్రామ ప్రజలకు తెలియజేశారు. వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్‌రావు గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

పంచాయతీరాజ్ వ్యవస్థతో ప్రాంతీయ అభివృద్ధి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ గుమ్మ పద్మజ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన దోర్నాలలోని పంచాయతీ కార్యాలయం నందు సోమవారం గ్రామ సర్పంచ్ చిత్తూరి హారిక అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో నాసర్‌రెడ్డి, కార్యదర్శి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాయపాలెంలో జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర-టంగుటూరు: మండల కేంద్రమైన టంగుటూరు సచివాలయం-1 పరిధిలో వెంకటాయపాలెం కాలనీలో మా నమ్మకం నువ్వే జగనన్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాస్, సచివాలయ కన్వీనర్ బోడ్డు వాసంతి, కన్వీనర్ నంబూరి అశోక్, ప్రసాద్, రవీంద్ర, విజయ్, సురేష్, నేహామియ, వెంకటేశ్వర్లు, అనీల్, గృహసారధులు తతిదరులు పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : గ్రామాలలో త్రాగునీటి కష్టాలపై అధికారులు దృష్టి పెట్టాలని సీపీఐ మండల కార్యదర్శి జీవీ గురునాథం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం మొదలు కావడంతో ఎండల ధాటికి మండలంలోని వివిధ గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడిందని ఈ మధ్యకాలంలో మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడిందని తద్వారా ప్రజలు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారని ఇది కేవలం గ్రామపంచాయతీ అధికారులకు త్రాగునీటి సమస్య పట్ల ముందస్తు జాగ్రత్తలు అవగాహన లేకపోవడం వలన త్రాగునీటి సమస్య జటిలం అవుతుంది అని, ప్రజలు కనీస అవసరాలకు కూడా నీరు అందకపోవడం వల్ల పనులు మానుకొని నీటి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా మండలంలోని పంచాయతీ అధికారులు మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో వివిధ గ్రామాల్లో ఉన్న తాగునీటి అవసరాలు తీర్చేందుకు గ్రామ పంచాయతీ అధికారులు సమాయత్తం చేసి ప్రభుత్వాలు రక్షిత నీటి సరఫరా పథకం కింద ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌లను, బోరు మోటర్ లను, పంపుసెట్లను రిపేరు చేయించి మనుగడలోకి తీసుకురావాలని, అదేవిధంగా ముటుకుల గ్రామ పరిసర ప్రాంతంలో ఉన్న వేసవి కాల వాటర్ స్టోరేజ్ ట్యాంక్‌ను వాటర్‌తో నింపి మనుగడలోకి తీసుకువచ్చి మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో తాగునీటి అవసరాలను తీర్చాలని దీనికోసం మండల పంచాయతీ అధికారులు మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు దృష్టి పెట్టాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర-తాళ్లూరు: ఈ నెల 23 ఆదివారం కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు క్షేత్ర పర్యటన గావించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన తాళ్లూరు, శివరామపురం, నాగంబొట్ల వారి పాలెం తదితర గ్రామాలలో పర్యటించి అకాల వర్షాలకు, వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా తాళ్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి తోటను పరిశీలించారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ మండల పరిధిలో 15 ఎకరాల విస్తీర్ణంలో అరటి తోటలు ధ్వంసం అయినట్లు గుర్తించామని ఇంకా ఇతర పంటలను గుర్తించవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సరిగా పక్వానికి రాని అరటి తోటలు దెబ్బతిన్నట్లయితే తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని ,పక్వానికి వచ్చినట్లయితే మార్కెట్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పై అధికారులకు వివరణ ఇస్తున్నట్లు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్, రాజశేఖర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల్లో కామూరి

విశాలాంధ్ర-కొమరోలు: కంభం పట్టణంలో సోమవారం నిర్వహించిన త్యాగరాజు ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గిద్దలూరు వైసిపి నాయకులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన రమణారెడ్డికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. తర్వాత త్యాగరాజు స్వామికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన రమణారెడ్డిని నిర్వాకులు పూలమాల శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభించిన ఎస్ఐ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: సత్యసాయి ఆరాధన సందర్భంగా మండల కేంద్రమైన దోర్నాల్లోని సత్యసాయి ఆరాధన మహోత్స కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సత్యసాయి గుడిలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దోర్నాల ఎస్ఐ శ్రీనివాసరావు చేతుల మీదుగా అన్నదాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సేవ సమితి కమిటీ సభ్యులు, తంగిరాల రామిరెడ్డి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌సెల్‌కు రెండు అర్జీలు

విశాలాంధ్ర-టంగుటూరు: స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌కు రెండు అర్జీలు వచ్చాయని తహశీల్దారు కె సంజీవరావు తెలిపారు. ఈ రెండు అర్జీలు పొలం కొలతల కోసం వచ్చినట్లు తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-కొమరోలు: మీ రుధిరం-ఎందరికో జీవనాధారం అనే నినాదంతో ప్రతి నెలా గిద్దలూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాల వైద్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే నిరంతర స్వచ్ఛంద రక్తదాన ఉద్యమ శిబిరాన్ని గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాం బాబు సోమవారం ప్రారంభించారు. కొమరోలు లోని ప్రభుత్వ వైద్యశాలలో కొమరోలు మండల వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రారంభిం చారు. అన్నా మాట్లాడుతూ యువత, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాల న్నారు. అనంతరం రక్తదానం చేసిన రక్తదాతలను ఎమ్మెల్యే అన్నా శాలువాతో సత్కరించి అభినందించి ఫ్రూట్స్ అందచేశారు. 45 మంది దాతలు స్వచందంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారు.

అర్జీల పరిష్కారంలో సహేతుకత అవసరం

విశాలాంధ్ర-ఒంగోలు: స్పందన అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో "డయల్ యువర్ కలెక్టర్ స్పందన" కార్యక్రమాలలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే సమస్యపై పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని చెప్పారు. స్పందనలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని స్పష్టం చేశారు. "జగనన్నకు చెబుదాం" అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆయన ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. యర్రగొండపాలెం మండలం తమ్మడపల్లి గ్రామం నుంచి నారాయణ ఫోన్ చేశారు. సర్వే నెం.791-1లోని 2.84 ఎకరాల తన భూమికి సర్వే చేయించి హద్దులు చూపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని తహశీల్దారు కలెక్టర్ ఆదేశించారు. దర్శి మండలం కోటారెడ్డిపాలెం గ్రామం నుంచి విజయకుమారి ఫోన్ చేశారు. వికలాంగుల మెరిట్ లిస్టో ఉన్న తమకు ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. కాగా, పరిశీలించి చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలిని కలెక్టర్ ఆదేశించారు. ఉర్దుపాడు మండలం పోతలపాడు నుంచి చిట్టిబాబు ఫోన్ చేశారు. జలకళ పథకంలో బోరు చేశారు జానీ ట్రాన్స్‌ఫార్మర్ బిగించలేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ శ్రీమతి ఆర్. శ్రీలత. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, పి.ఏ. టు స్పెషల్ కలెక్టర్ చెన్నయ్య, డిప్యూటీ కలెక్టర్ వరకుమార్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హెలాషాలోని, ఉఁచితర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జడ్జీల వీడ్కోలు సభ

విశాలాంధ్ర-మార్కాపురం: బదిలీపై వెళు తున్న సందర్భంగా ఆరో జిల్లా అదనపు న్యాయ మూర్తి టి.రాజా వెంకటాద్రి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి రమేష్ నాయుడు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఆదినారాయణ లకు వీడ్కోలు సభ సోమవారం కోర్టు ప్రాంగణంలో పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.శ్రీనివాస చౌదరి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందరేగా ప్రసంగించిన వక్తలు న్యాయమూర్తుల సేవలను కొనియాడారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గురు న్యాయమూర్తులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ యమ్.అన్వర్ భేగ్, ఉపాధ్యక్షులు బత్తుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్స్, ల్యాబ్‌లతో సమావేశం

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధి కారిణి ఆధ్వర్యములో రిమ్స్ ఆసుపత్రి సర్వ జన సమావేశ మందిరము నందు ప్రవేట్ హాస్పెటల్స్ మరియు ల్యాబ్ యజమాణ్యాలతో నోటిఫైడ్ మరియు సంక్రమిత వ్యాధుల గురించి ఐ.డి.ఎస్.పి. మరియు ఐ.హెచ్.ఐ.పి. మీద సమావేశము నిర్వహించినారు. ఈ సమావేశములో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధి కారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రవేట్ యాజ మాన్యాలు తప్పనిసరిగా నోటిఫైడ్, సంక్రమిత వ్యాధులు ప్రతిరోజు ఐ.హెచ్.ఐ.పి. గవర్న మెంట్ ఆఫ్ ఇండియా పోర్టల్ నందునమోదు చేయవ లెనని చేపియున్నారు అట్లు చేయని వారిని నోటీలు ఇస్తామ న్నారు. ల్యాబ్‌లు వారు కూడా ప్రతి రోజు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, తదితర వ్యాధులను ఐ.హెచ్.ఐ.పి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పోర్టల్ నందునమోదు చేయవలెనని ఆదేశించియున్నారు. జిల్లా డేటా మేనేజర్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డేటాను వెబ్ సైట్లో ఎలా ఎంటర్ చేయాలో వివరముగా చేపి యున్నారు. ఈ సమావేశములో ఆరోగ్య శ్రీ కోర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమారు, మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, మలేరియా అధికారులు, ఐ.డి.ఎస్.పి. డెటా ఆప రేటర్ విజయలక్ష్మి, ఐరాడ్ నోడల్ అధికారులు మరియు ప్రవేట్ ఆసుపత్రుల నిర్వా హకులు, ఆరోగ్య మిత్రలు, టీమ్ లీడర్స్ పాల్గొన్నారు.

సుపరిపాలన కోసం పంచాయతీ రాజ్ వ్యవస్థ

విశాలాంధ్ర-ఒంగోలు: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక స్పందన సమావేశపు హాల్ నందు జిల్లా పంచాయతీ అధికారి జివి నారాయణరెడ్డి మరియు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి జాలిరెడ్డి సంయుక్త అధ్యక్షతన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1993 లోని 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీ రాజ్ సంస్థలు రాజ్యాంగ బద్ధం చేయబడ్డాయని, ఈ బిల్లును 22 డిసెంబర్ 1992న లోక్‌సభ మరియు 23 డిసెంబర్ 1992న రాజ్యసభ ఆమోదించబడి తర్వాత ఇది 17 రాష్ట్రాల అసెంబ్లీలచే ఆమోదించబడినదని పేర్కొన్నారు. మొదటి జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వాన్ని 24 ఏప్రిల్ 2010న ప్రకటించారని, అప్పటి నుండి ఈ కార్యక్రమాన్ని ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 24 వ తేదీన నిర్వహిస్తున్నారని తెలిపి, ఈ సందర్భముగా అందరికి శుభాభివందనలు తెలియజేశారు. ఈ ఏడాది, జిల్లా స్థాయిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించుటలో గ్రామ పంచాయతీలు పోటీ పడి 1,2, మరియు 3 స్థానాలలో మొత్తం 17 గ్రామ పంచాయతీ లకు అవార్డులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రకాశం జిల్లా నుండి రాచర్ల గ్రామం, త్రిపురంతకం మండలంలోని దూపాడు గ్రామ పంచాయతీలు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించినందుకు గాను అవార్డులను అందుకొన్నారు. అవార్డులు పొందిన అన్ని గ్రామ పంచాయతీల వారికి కూడా ప్రత్యేక అభినంధనలు తెలియజేశారు.

వెలిగండ్ల : ప్రజల్లో బాగా పాలనలో భాగస్వామ్యం అయినప్పుడు పంచా యతీలు మరింత అభివృద్ధి సాధిస్తాయని జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామణ మహాలక్ష్మమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందరగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు యెలిక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ గిద్దా బ్రహ్మయ్య తదితరుల పాల్గొన్నారు.

తాళ్లూరు: పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని సచివాలయం నందు సోమవారం గ్రామ సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వరరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, ఈఓఆర్డి ప్రసన్నకుమార్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. తూర్పు గంగవరం గ్రామంలో చాట్ల నాగమణి అధ్యక్షతన, బెల్లంకొండవారిపాలెం గ్రామంలో సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన, వెలుగువారిపాలెం గ్రామంలో కోటేశ్వరమ్మ అధ్యక్షతన, మల్కాపురం గ్రామంలో సర్పంచ్ ఎస్.కె కాలేశావలి అధ్యక్షతన మాధవరంలో సర్పంచ్ తాటికొండ రేణుక అధ్యక్షతన, అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్ల అధ్యక్షతన పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముండ్లమూరు: గ్రామ పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, అందరూ కలిస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమం ఎంపీడీవో కే కుసుమ కుమారి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి హాజరైనారు. కొన్ని గ్రామపం చాయతీలకు అవార్డులు ప్రకటించారు. అందులో మారళ్ళ, పులిపాడు, జమ్మలమడక, ఉలగల్లు, పసుపుగల్లు, ముండ్లమూరు, పూరిమెట్ల, సింగనపాలెం, భీమవరం, ఈదర పంచాయతీలకు అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, ఈవో పి ఆర్ డి ఓబులేసు, వైస్ ఎంపీపీ వేముల పద్మ జానకి రామయ్య, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండల కేంద్రమైన కొనకనమిట్ల పంచాయతీ మండల స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సర్పంచి లక్ష్మీ తిరుపతమ్మ జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి చేతులు మీదుగా ఒంగోలులో సోమవారం అవార్డు అందుకున్నారు. పంచాయతీ జిల్లాలో మూడో స్థానంలో నిలిచిన పంచాయతీగా కొనకనమిట్ల నిలిచింది. 2021-2022 సంవత్సరాలకు 9 అంశాలపై పంచాయతీని అభివృద్ధిలో నిలిపేందుకు కృషిచేసిన పంచాయతీ కార్యదర్శి కె రాజకుమారిని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు ఎంపీడీవో జనార్ధన్ ఎంపీడీవో కార్యాలయ సూపర్నెంట్ పి శ్రీనివాసరావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కొనకనమిట్ల గ్రామ సచివాలయంలో ఉప సర్పంచ్ మెట్టు అల్లురెడ్డి నాయకులు ఎస్ కొండయ్య ఎంపీడీవో జనార్ధన్‌లు క్లాస్ మిత్రులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

చెన్నారెడ్డి పల్లెలో జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర- తర్లుపాడు: జగనన్న మా భవిష్యత్తు, జగనన్న మా నమ్మకం అనే కార్యక్రమాన్ని మండ లంలోని చెన్నారెడ్డి పల్లెలో మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మండల స్థాయి నాయకులు, గ్రామ సర్పంచ్, సింగిల్ విండో అధ్యక్షులు, గ్రామ ప్రజలు సంయుక్తంగా కలిసి ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ముందుగా రామాంజనేయ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంలో నిర్వహించుకొని గ్రామంలోని పురవీధులలో ర్యాలీని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, జడ్పిటిసి వెన్న ఇందిరా, వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, జిల్లా వైఎస్ఆర్సిపి కార్యవర్గ సభ్యుడు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, మండల సింగిల్ విండో అధ్యక్షుడు కుందూరు సత్యనారాయణ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి నాయకులు మంద కొండారెడ్డి, మేకల జనార్దన్ రెడ్డి, మీర్జా పేట ఎంపీటీసీ దేవి రెడ్డి పార్వతీరమేష్ రెడ్డిలు, దేవిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి వైఎస్ఆర్సిపి నాయకులు, ఆయా గ్రామాల ఆర్‌సిపి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి

విశాలాంధ్ర-కొమరోలు: నవ రత్నాల హామీలను 100 శాతం నెర వేర్చిన ముఖ్య మంత్రి జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. సోమ వారం ఉదయం, సాయంత్రం కొమరోలు టౌన్ లోని కొమరోలు-3 సచివా లయం పరిధిలో నిర్వహించిన 98వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే అన్నాను గజమాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. వైసిపీ ముఖ్య నేతలు, జడ్పీ టీసీలు, ఎంపీటీసీలు,స ర్పంచ్ లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికా రులు, సచివాలయ సిబ్బంది, గృహ సారదులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోలీస్ స్పందనకు 74 ఫిర్యాదులు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా సమస్యల పరిష్కరించడంలో పోలీసులు చరోచోపాలని జిల్లా ఎస్పీ మల్లికార్జున గార్గే పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అనేకమంది ఎస్పిని కలిసి వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, స్పందన ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా పరిష్కారించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. తన ఫోన్‌కు పర్సనల్ లోన్ ఇస్తామని ఒక మెసేజ్ రాగా తన అవసరాల నిమిత్తం వారిని ఫోన్ ద్వారా సంప్రదించగా పి.అశోక్ కుమార్ అనే వ్యక్తి మాట్లాడి ఇండియా బుల్స్ అనే సంస్థ ద్వారా లోన్ ఇప్పిస్తున్నామని, కానీ లోన్ కోసం ఆటో డెబిట్ చేయాలని పేటీఎం ద్వారా మొదట రూ. 6990 రూపాయలు చెల్లించాక, ఇంకా ఇన్సూరెన్స్ ఇతర చార్జీల నిమిత్తం విడతల వారీగా మొత్తం రూ. 98,095 చెల్లించినా ఎలాంటి లోన్ ఇవ్వకుండా మరికొంత డబ్బులు ఇవ్వా లని మెసేజ్ ద్వారా మరియు ఫోన్ ద్వారా తనను బెదిరిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చీమకుర్తికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి ఫిర్యాదు. తనకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి తిరుపతి జిల్లాకు చెందిన ఎం.ప్రదీప్ అనే వ్యక్తి తన వద్ద నుండి రూ.43,700 డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పిం చకపోగా డబ్బులు అడుగుతుంటే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు కొనకన మిట్ల మండలంకు చెందిన సిహెచ్. కిరణ్ అనే వ్యక్తి ఫిర్యాదు. డిటీసీ డిఎస్పీ రామకృష్ణ, దిశ డిఎస్పీ ఎ పల్లపురాజు, డీఎస్బీ డీఎస్పీ బి.మరియాదాసు, సిఐ దుర్గా ప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బివి. శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జగన్.. అభివృద్ధి ఎక్కడ ?

విశాలాంధ్ర-గిద్దలూరు: తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి హయాంలో గిద్ద లూరు పట్టణంలోని పేద ప్రజలకు 1408 మందికి ఎన్టీఆర్ పట్టణ గృహ నిర్మాణం స్కీమ్ క్రింద 90 కోట్లతో టిడ్కో అపార్ట్మెంట్ బిల్డింగ్స్ నిర్మాణం చెప్పట్టడం, ఆనాడు 14-08-2018 న శంకుస్థాపన చేసి 07 నెలలలో 80 శాతం పనులు పూర్తి చేస్తే ఈ అసమర్థ వైసిపి ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి వచ్చి 4 సంవత్సరాలు అవుతున్న మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయకపోవడం ఈ ప్రభుత్వ చేతగానితనం అన్నారు. ఈ ప్రభుత్వానికి పేద ప్రజలపై ప్రేమ వుంటే 20 శాతం పనులను పూర్తి చేసి నిరూపించాలని సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.

మేనేజర్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-గిద్దలూరు: మండలంలోని ముండ్లపాడు పంచాయతీ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రమణయ్య బదిలీ సందర్భంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రమణయ్యను ఉద్దేశించి ఆరెం యేసురత్నం మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధి కోసం కస్టమర్లకు మేనేజర్ అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు సిబ్బంది, డి.యోహాను, శీలం పాత్రెడ్డి, శేషగిరి, ఆరవీటి శ్రీను మరియు గ్రామస్థులు పాల్గొని సన్మానం చేశారు. అనంతరం ఎ.పి.జి బ్యాంకు మేనేజర్ రమణయ్య అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

పీజీ సెట్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు: శ్రీ వివేకానంద ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల యందు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రొఫెసర్ ఏపీ పీజీ సెట్‌పై అవగాహన సదస్సు సోమవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోలిరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉన్నత విద్య అమూల్యమైనది ప్రపంచంలోనే సంపదల అన్నింటిలో కన్నా అత్యంత విలువైనది విద్యా సంపద అని చెప్పారు. పీజీ కోర్సుల ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించారు. ప్రొఫెసర్ జి. రాజమోహన్ ప్రిన్సిపల్ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కాలేజ్ ఒంగోల్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి మంచి జీవితమును పొందాలని సూచించారు. ప్రొఫెసర్ జి సోమశేఖర్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ వారు మాట్లాడుతూ డిగ్రీ తర్వాత లభ్యమయ్యే పీజీ కోర్సుల వివరాలను సూచించారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో ప్రస్తుతము ఉన్న పీజీ కోర్సులతోపాటు అధునాతన అవసరాలకు అణుగుణంగా మరొక పది నూతన పీజీ కోర్సులు రాబోతున్నాయని వారు తెలియజేశారు. ప్రొఫెసర్ పద్మావతి హెచ్‌ఓడి ఆఫ్ కామర్స్ వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా పీజీ కోర్సులు చేసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు శ్రీ సాయి చైతన్య డిగ్రీ కళాశాల మరియు కేఎల్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపయోగకరంగా గిరిజన శిక్షణా కేంద్రం

విశాలాంధ్ర-మార్కాపురం: గిరిజన యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఎర్రగొండపాలెంలో ఏర్పాటు చేయబడిన యువజన శిక్షణ కేంద్రం పలువురు గిరిజనులకు ఉపయోగకరంగా ఉండి ఎందరికో ఉపాధిని అందించిందని ఐటీడీఏ పీవో బి రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఒక దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఆయన ఖండిస్తూ పూర్తి వివరాలు వెల్లడించారు. 2017లో ప్రారంభమైన ఈ శిక్షణ కేంద్రం 2018 -19 సంవత్సరంలో 60 మంది గిరిజన యువతకు మొబైల్ రిపేర్, టెక్నీషియన్, మరో 30 మంది యువతకు ఎలక్ట్రీషన్ నందు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విధంగా 2019 నుంచి 2022 వరకు ఈ ప్రభుత్వం దాదాపు 200 మంది గిరిజన యువతకు శిక్షణ ఇవ్వడమే కాకుండా 30 మందికి ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం టైలరింగ్, డ్రైవింగ్, బోర్ మెకానిజం, ప్లంబింగ్, కంప్యూటర్ అప్లికేషన్, జ్యూట్ బ్యాగ్ తయారీ, నర్సింగ్ అసిస్టెంట్, అగర్బత్తి తయారీ, విస్తరాకుల తయారీ, డిజైనింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లలో దాదాపు 12 రకాల కోర్సులకోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ అనుమతులు రాగానే హౌస్ కీపింగ్ సిబ్బందిని మండల మహిళా సమాఖ్య ద్వారా తీసుకొని శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు. నిరుపయోగంగా గిరిజన శిక్షణా కేంద్రం అనటంలో ఎటువంటి అర్థం లేదని ఆయన ఖండించారు.

అంకితభావంతో పనిచేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. సోమువారం స్థానిక కలెక్టరే ట్లోని స్పందన హాలు నందు ఇద్దరికి కారుణ్య నియామక పత్రాలను ఆయన అంద జేశారు. కారుణ్య నియామకాలు పొందిన గంధం సురేంద్రబాబు, జాజుల వెంకట నారాయణలకు విలేజ్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు ఇచ్చారు.

మలేరియా నివారణపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు: మలేరియా నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సంబంధిత శాఖలు దీనిపై మరింత దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్ 25వ తేదీ "ప్రపంచ మలేరియా దినం" సందర్భంగా జిల్లాలోని పరిస్థితిపై సంబంధిత విభాగాల ఉన్నతాధికారులతో సోమవారం ఆయన స్పందన హాలులో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మలేరియా వ్యాపించకుండా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. శాఖల వారీగా తీసుకోవలసిన చర్యలను వేగవంతం చేయాలని జిల్లా పరిషత్, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, విద్యా శాఖ, గనుల శాఖ, మత్స్యశాఖలను ఆయన ఆదేశించారు. జిల్లాలో నాలుగేళ్లుగా మలేరియా కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఒక్కరు కూడా మలేరియా బారిన పడకుండా మరిన్ని చర్యలు చేపట్టాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

స్థానిక సంస్థలను ప్రభుత్వాలుగా గుర్తించాలి

విశాలాంధ్ర-ఒంగోలు: పంచాయితీరాజ్ స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వా లుగా గుర్తించాలని నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ ఛాంబర్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి. వీరభద్రాచారి కోరారు. సోమ వారం జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం వేడుకలు సందర్భంగా జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతం ద్వారానే ప్రజా స్వామ్యం విజయవంతం అవుతుందన్నారు. పంచాయ తీరాజ్ వ్యవస్థ గత దశాబ్దాలుగా పాలకుల జోక్యంతో నిర్వీర్యం కాబడుతున్నదన్నారు. స్థానిక సంస్థల అధికారాలు, నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నతీరు దురదృష్ట కరమని అన్నారు. అనంతరం సర్పంచులను సన్మానించారు.

బుజ్జి బ్రదర్స్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-సీఎస్‌పురం: సీఎస్‌పురం మండలంలోని కోవిలంపాడు సర్పంచి షేక్ ఖాదర్ బి బుజ్జి బ్రదర్స్ సేవలు మరువలేనివని, కోవిలంపాడు పంచాయితీలోని మిట్టపాలెం ఎస్సీ కాలనీ పెద్దలు జాన్‌బాబు ఆధ్వ ర్యంలో బుజ్జిని ఘనంగా సన్మానిం చారు. జాన్‌బాబు మాట్లాడుతూ కోవిలంపాడు సర్పంచి బుజ్జి కోవిలంపాడు పంచా యితీలో ముఖ్యంగా ఎస్సీ పాలెంలో సకల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని, కరోనా సమయంలో తిండి లేకపోతే నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారని భావోద్వేగంతో మాట్లాడారు. జాన్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బుజ్జిని సన్మానించారు. సర్పంచి బుజ్జి మాట్లాడుతూ కోవిలంపాడు పంచాయితీలో ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, మీ ఇబ్బందులు తనకు తెలియచేయా లన్నారు. వైసీపీ నేతలు గోను చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్, యేసురత్నం, జాన్‌బాబు, ఆనంద్, ఎస్సీ పాలెం ప్రజలు పాల్గొన్నారు.